
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

8 పేజీలు | సోమవారం | డిసెంబర్ 4, 2023 | www.navatelangana.com





ప్రేంసాగర్‌రావు (కాంగ్రెస్)

గడ్డం వినోద్ (కాంగ్రెస్)

గడ్డం వివేక్ (కాంగ్రెస్)

వెడ్మ బొజ్జు (కాంగ్రెస్)

పాయల శంకర్ (బీజేపీ)

హరీశ్‌బాబు (బీజేపీ)

మహేశ్వర్‌రెడ్డి (బీజేపీ)

రామారావు పటేల్ (బీజేపీ)



కోవ లక్ష్మి (బీఆర్‌ఎస్)

అనిల్ జాదవ్ (బీఆర్‌ఎస్)

హస్తం జోరు..కారు బేజారు..!

- ఉమ్మడి జిల్లాలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- మరో నాలుగింటిలో బీజేపీ జయకేతనం
- కేవలం రెండు స్థానాలకే పరిమితమైన బీఆర్‌ఎస్
- అసెంబ్లీ ఫలితాల్లో భిన్నమైన తీర్పునిచ్చిన ప్రజలు
- నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి తప్పని ఓటమి

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. బీజేపీ సైతం తొలిసారి మరో నాలుగు స్థానాలను గెలుచుకొని సత్తాచాటింది. ఇక పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ విజయాన్ని నిలబెట్టుకోలేక చతికిలపడింది. ఏకంగా ఎనిమిది స్థానాలను కోల్పోయింది. కేవలం రెండింట మాత్రమే విజయం సాధించి చేతులెత్తేసింది. గెలుపుపై చివరి వరకు నమ్మకం పెట్టుకున్న బీఆర్‌ఎస్ శ్రేణులను తాజా ఫలితాలు తీవ్ర నిరాశ పరిచాయి. ఈ ఫలితాలను పరిశీలిస్తే ఉమ్మడి జిల్లా ప్రజలు గతానికి భిన్నంగా తీర్పు నిచ్చారు. జిల్లాలో ఎంపీ స్థానం మినహా ఇప్పటి వరకు అసెంబ్లీ స్థానాన్ని గెలవని బీజేపీ తొలిసారి నాలుగు స్థానాలను కైవసం చేసుకొని సత్తా చాటింది. ఇక కాంగ్రెస్ సైతం నాలుగింటిలో విజయం సాధించినా.. మిగిలిన ఆరు స్థానాలు కోల్పోయింది. ఉదయం నుంచి ఉత్కంఠ రేపిన ఈ ఫలితాల్లో మధ్యాహ్నం వరకు స్పష్టత వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

▶ వివరాలు..2లో...

హస్తం జోరు..కారు బేజారు..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లా అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడ్డాయి. జిల్లా ప్రజలు భిన్నమైన తీర్పునిచ్చారు. పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు చోట్ల కాంగ్రెస్ జయకేతనం ఎగురవేయగా.. మరో నాలుగింటిలో బీజేపీ విజయం సాధించింది. కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. ఉమ్మడి జిల్లాలో తాజా ఎన్నికల్లో 148మంది అభ్యర్థులు బరిలో నిలవగా.. కేవలం ప్రధాన పార్టీల అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. ఇందులోనూ ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు అధిక స్థానాలు కైవసం చేసుకోగా.. అధికార బీఆర్ఎస్ పార్టీ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, ఖానాపూర్ స్థానాల్లో హస్తం పార్టీ విజయం సాధించగా.. ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, సిర్పూర్ స్థానాల్లో కమలం వికసించింది. మిగతా బోథ్, ఆసిఫాబాద్ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు.

ఉత్కంఠ రేపిన ఫలితాలు..!

ఉదయం 8గంటల నుంచి ప్రారంభమైన ఈ ఫలితాలు తీవ్ర ఉత్కంఠకు దారి తీశాయి. తొలుత పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కించిన అధికారులు తర్వాత ఈవీఎంల ఓట్లను లెక్కించారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లిలో తొలి నుంచి ప్రత్యర్థులపై ఆధిక్యం సాధిస్తూ రాగా.. ఖానాపూర్‌లో మాత్రం ఉత్కంఠ రేకెత్తించింది. రెండో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్‌పై బొజ్జు స్వల్పం ఆధిక్యం సాధిస్తూ రావడంతో ప్రతి రౌండ్‌కు ఉత్కంఠ రేపింది. మరోపక్క బీజేపీ గెలిచిన నిర్మల్, ముధోల్ స్థానాల్లో ప్రత్యర్థులపై సునాయాసంగా మెజార్టీ సాధిస్తూ వచ్చిన మహేశ్వర్‌రెడ్డి, రామారావుపటేల్‌లు సులువుగా విజయం సాధించారు. కానీ ఆదిలాబాద్, సిర్పూర్‌లో మాత్రం ప్రతి రౌండ్‌కు ఉత్కంఠ రేపింది. కేవలం తొలి నుంచి స్వల్ప ఆధిక్యం మాత్రమే సాధించడంతో చివరి వరకు అదే వాతావరణం కనిపించింది. చివరకు ఆదిలాబాద్‌లో పాయల్ శంకర్, సిర్పూర్‌లో పాల్వాయి హరీష్‌బాబు విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించగా.. బీఆర్ఎస్ శ్రేణులు నిరాశకు గురయ్యాయి.

నియోజకవర్గం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ
ఆదిలాబాద్	పాయల శంకర్	బీజేపీ	జోగు రామన్న	బీఆర్ఎస్
బోథ్	అనిల్ జాదవ్	బీఆర్ఎస్	సోయం బాపురావు	బీజేపీ
నిర్మల్	ఏలేటి మహేశ్వర్‌రెడ్డి	బీజేపీ	ఇంద్రకరణ్‌రెడ్డి	బీఆర్ఎస్
ఖానాపూర్	వెడ్మ బొజ్జు	కాంగ్రెస్	భుక్యా జాన్సన్ నాయక్	బీఆర్ఎస్
ముధోల్	రామారావు పటేల్	బీజేపీ	విఠల్‌రెడ్డి	బీఆర్ఎస్
మంచిర్యాల	ప్రేంసాగర్‌రావు	కాంగ్రెస్	రఘునాథ్‌రావు	బీజేపీ
చెన్నూర్	గడ్డం వివేక్	కాంగ్రెస్	బాల్క సుమన్	బీఆర్ఎస్
బెల్లంపల్లి	గడ్డం వినోద్	కాంగ్రెస్	దుర్గం చిన్నయ్య	బీఆర్ఎస్
ఆసిఫాబాద్	కోవ లక్ష్మి	బీఆర్ఎస్	అజ్మీరా శ్యాంనాయక్	కాంగ్రెస్
సిర్పూర్(టి)	పాల్వాయి హరీష్‌బాబు	బీజేపీ	కోనేరు కోనప్ప	బీఆర్ఎస్

చతికిలపడిన కారు..!

ఉమ్మడి జిల్లాలో ఉద్యమ కాలం నుంచి హవా కొనసాగిస్తూ వచ్చిన గులాబీ పార్టీ తాజా ఎన్నికల ముంగిట చతికిలపడింది. దాదాపు 2001 నుంచి మొన్నటి ఎన్నికల వరకు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటూ వచ్చిన కారు పార్టీ ఈ ఎన్నికల్లో మాత్రం బోల్తాపడింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014లో ఏకంగా ఎనిమిది స్థానాలను ఏకపక్షంగా గెలిచిన బీఆర్ఎస్ పార్టీ నిర్మల్, సిర్పూర్‌లో ఓడిపోయింది. అక్కడ్నుంచి బీఎస్పీ నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకుంది. అనంతరం 2018 ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఏకంగా తొమ్మిది స్థానాల్లో జయకేతనం ఎగురవేసిన కారు పార్టీ ఆసిఫాబాద్ స్థానాన్ని మాత్రమే కోల్పోయింది. ఉద్యమ కాలం నుంచి ప్రతి ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధిస్తూ తిరుగులేని శక్తిగా ఎదిగిన బీఆర్ఎస్ తాజా ఎన్నికల్లో మాత్రం ఘోరమైన ఫలితాలను చవిచూసింది. ఎనిమిది స్థానాలను కోల్పోయి కేవలం రెండింటికి మాత్రమే పరిమితం కావడం ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు పదేండ్లుగా పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పనితీరు పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడం.. బీఆర్ఎస్ పాలనలో పారదర్శకత లోపించడం తదితర కారణాలతో జనాలు సిట్టింగ్ ఎమ్మెల్యేలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇది వరకు బీఆర్ఎస్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించగా.. దాదాపు అందరూ ఓటమిపాలయ్యారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సైతం బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి చేతిలో భారీ తేడాతో ఓటమి పొందడం ఆ పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేసింది. బీఆర్ఎస్ అధిష్టానం ఉమ్మడి జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చిన మూడు స్థానాల్లో రెండింట ఆసిఫాబాద్, బోథ్‌లలో విజయం సాధించడం విశేషం.

బోథ్ గడ్డపై గులాబీ జెండా..!

- తొలిసారి విజయం సాధించిన అనిల్‌జాదవ్
- గట్టిపోటీనిచ్చిన బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు
- ఉత్కంఠ పోరులో నెగ్గిన బీఆర్ఎస్ అభ్యర్థి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఫలితాలు బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా వచ్చినా.. బోథ్, ఆసిఫాబాద్‌లో మాత్రం అనుకూలంగా రావడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాయి. ముఖ్యంగా బోథ్‌లో ప్రధాన పార్టీల మధ్య నువ్వా-నేనా అనే రీతిలో సాగిన ఎన్నికల సమరంలో చివరకు గులాబీ పార్టీనే విజయం వరించింది. బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన అనిల్ జాదవ్ విజయం సాధించారు. ఇది వరకు కాంగ్రెస్ నుంచి 2009, 2014 ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఓటమి చవిచూశారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి గణనీయమైన ఓట్లను సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి నేరడిగొండ జడ్పీటీసీగా గెలుపొందారు. తాజా ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును కాదని.. అనిల్‌జాదవ్‌కు బీఆర్ఎస్ టికెట్‌ను కట్టబెట్టింది. అధిష్టానం నమ్మకాన్ని నిలబెడుతూ తాజా ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన ప్రత్యర్థి సోయం బాపురావుపై విజయం సాధించారు.

విజయం కోసం తీవ్రంగా శ్రమించి..!

అసెంబ్లీకి మూడు సార్లు పోటీ చేసినా విజయం దరిచేరలేదు. అయినా అధైర్యపడకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలతో మమేకమవుతూ వారి అభిమానాన్ని సంపాదించారు. తాజాగా బీఆర్ఎస్ టికెట్ కేటాయించడంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. టికెట్ కేటాయించిన నాటి నుంచి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. విజయమే లక్ష్యంగా తీవ్రంగా శ్రమించారు. ప్రత్యర్థులుగా బీజేపీ నుంచి ప్రస్తుతం ఎంపీగా ఉన్న సోయం బాపురావుతో కాంగ్రెస్ నుంచి ఆయన సామాజిక వర్గానికి చెందిన ఆడె గజేందర్ బరిలో నిలిచారు. బలమైన అభ్యర్థులు బరిలో నిలవడం..మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీయడం వంటి పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డారు. విజయం కోసం ఆయన పడిన కష్టం తాజాగా ఫలించిందని బీఆర్ఎస్ శ్రేణులు సంబురపడుతున్నాయి. తాజా ఎన్నికల్లో అనిల్ జాదవ్ 76,297 ఓట్లు సాధించగా బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు 53,274ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి 32,426ఓట్లు సాధించారు. 23,023ఓట్ల మెజార్టీతో సోయం బాపురావుపై గెలుపొందడంతో నియోజకవర్గంలో గులాబీ శ్రేణుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. విజయం సాధించిన అనిల్ జాదవ్‌కు రిటర్నింగ్ అధికారి చాహత్‌బాజ్‌పాయ్ గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు.



తొలిసారి బీజేపీ ప్రాతినిధ్యం..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో అధికారం ఉన్నా..రాష్ట్రంలో లేదు.. ఉమ్మడి జిల్లాలో ఎంపీగా ఉన్నా..ఒక్కసారి కూడా ఎమ్మెల్యేగా గెలిచిన దాఖలాలు లేవు. క్రమక్రమంగా బలపడుతూ వచ్చిన కమలం పార్టీ తాజా ఎన్నికల్లో ఏకంగా నాలుగు స్థానాలు కైవసం చేసుకొని అందరినీ బలమైన శక్తిగా అవతరించింది. తాజా ఎన్నికల్లో అధికార పార్టీకి సాధ్యం కాని స్థానాలు గెలుచుకొని సత్తా చాటింది. రాష్ట్రంలో అక్కడక్కడ బీజేపీ నుంచి ఎమ్మెల్యేలుగా పలువురు ప్రాతినిధ్యం వహించినా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం ఆ ప్రభావం కనిపించలేదు. ఇక్కడ జరిగే ప్రతి సార్వత్రిక ఎన్నికల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నా విజయం మాత్రం సాధించలేదు. కొన్నింటిలో రెండో స్థానం..మరికొన్నింటిలో మూడో స్థానానికే పరిమితమవుతూ వచ్చారు. కానీ తాజా ఎన్నికల్లో మాత్రం తొలిసారి పశ్చిమ జిల్లాలో మూడు, తూర్పు జిల్లాలో ఒక స్థానంలో విజయం సాధించి చరిత్రలో తొలిసారి విజయాన్ని నమోదు చేసింది.

రాష్ట్రంలో ఇక్కడే నలుగురు..!

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని భావించిన బీజేపీకి తాజా ఫలితాలు నిరాశను కలిగించాయి. ఇతర జిల్లాల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసిన హేమాహేమీలు సైతం ఓటమి చవిచూశారు. తాజా ఫలితాల్లో రాష్ట్రంలో కేవలం ఎనిమిది స్థానాలకే ఆ పార్టీ పరిమితమైంది. తాజా బీజేపీ గెలుపొందిన ఎనిమిదింటిలో నాలుగు స్థానాలు ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి గెలుపొందడం విశేషం. హైదరాబాదులోని గోషామహల్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ అర్బన్, అర్మూర్, కామారెడ్డి స్థానాలు గెలుపొందగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, సిర్పూర్‌లో పాగా వేసింది. ఒకేసారి నాలుగు స్థానాలు గెలుచుకొని జిల్లా చరిత్రలో ఆ పార్టీ ప్రాతినిధ్యాన్ని పదిలం చేసుకుంది. 2019 ఎన్నికల్లో తొలిసారి ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకొని అందరి దృష్టిని ఆకర్షించిన ఆ పార్టీ తాజాగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీయడం.. అత్యధిక సీట్లను ఆ పార్టీ హస్తంగతం చేసుకోని అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి జిల్లాలో మాత్రం కేవలం నాలుగింట మాత్రమే విజయం సాధించింది. మిగితా ఆరింటిలో నాలుగు స్థానాలు బీజేపీ, మిగిలిన రెండు స్థానాల్లో బీఆర్ఎస్ గెలుచుకుంది. ప్రస్తుతం బీజేపీ నుంచి గెలుపొందిన నలుగురు అభ్యర్థుల్లో ఆదిలాబాద్‌లో పాయల్ శంకర్, ముధోల్‌లో రామారావుపటేల్, సిర్పూర్‌లో పాల్వాయి హరీష్‌బాబు తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలుపొందగా.. నిర్మల్ నుంచి విజయం సాధించిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాత్రం గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి శాసనసభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఈయన నిర్మల్ నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించనున్నారు.



నియోజకవర్గం	గెలిచిన అభ్యర్థి	వచ్చినఓట్లు	ప్రత్యర్థి	వచ్చిన ఓట్లు	మెజార్టీ
సిర్పూర్(టి)	పాల్వాయి హరీష్‌బాబు	63043	కోనేరు కోనప్ప	60,000	3043
చెన్నూర్	వివేక్ వెంకటస్వామి	87541	బాల్క సుమన్	50026	37515
బెల్లంపల్లి	గడ్డం వినోద్	82217	దుర్గం చిన్నయ్య	45339	36878
మంచిర్యాల	ప్రేమ్‌సాగర్‌రావు	105486	రఘునాథ్‌రావు	39370	66116
ఆసిఫాబాద్	కోవలక్ష్మీ	82,951	శ్యామ్‌నాయక్	60119	22832
ఖానాపూర్	వెడ్మ బొజ్జు	58210	జాన్సన్ నాయక్	53921	4289
ఆదిలాబాద్	పాయల్ శంకర్	66468	జోగు రామన్న	60321	6147
బోథ్	అనిల్ జాదవ్	76297	సోయం బాపురావు	53274	23023
నిర్మల్	ఏలేటి మహేశ్వర్‌రెడ్డి	106400	ఇంద్రకరణ్‌రెడ్డి	55697	50,703
ముధోల్	రామారావు పటేల్	97501	విఠల్‌రెడ్డి	73918	15489

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిర్మల్
సోమవారం డిసెంబర్ 04, 2023

కార్యకర్తలు అధైర్యపడొద్దు : ఓస రాజేశ్వర్

నవతెలంగాణ-లక్ష్మణచాంద

రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు అధైర్యం చెందవద్దని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ అన్నారు. ఆదివారం విడుదలైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని ప్రజలు ఆదరించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందని, రానున్న రోజుల్లో తిరిగి పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బీఆర్ఎస్ తరపున సేవ చేస్తానని, ధైర్యంగా ఉండాలని అన్నారు.



ఖానాపూర్ గడ్డపై ఆదివాసీ బిడ్డ

● ఉద్దండులను మట్టికరిపించిన వెడ్మ బొజ్జు ● నిరుపేద కుటుంబం నుంచి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి

నవతెలంగాణ- ఖానాపూర్, ఖానాపూర్‌టౌన్

గిరిజన నియోజకవర్గమైన ఖానాపూర్ పీఠాన్ని ఆదివాసీ బిడ్డ వెడ్మ బొజ్జు పటేల్ కైవసం చేసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి ఒకటి, రెండు రౌండ్లు మినహా 22 రౌండ్ వరకు ఆధిక్యతను కనబరిచారు. మొత్తం రౌండ్లలో కలిపి కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జుకు 58,210 ఓట్లు రాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌కు 53,921 ఓట్లు వచ్చాయి. అలాగే బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేష్‌కు 51,518 ఓట్లు వచ్చాయి. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌పై వెడ్మ బొజ్జు 4,289 ఓట్ల మెజారిటీతో గెలిచారు. పోలింగ్ సరళిని బట్టి కౌంటింగ్ నువ్వా నేనా అన్నట్లు సాగుతుందని అన్ని పార్టీల నాయకులు భావించారు. కాని వెడ్మ బొజ్జు మొదటి నుంచి 16 రౌండ్ వరకు తన ఆధిక్యాన్ని కనబరుస్తూ వచ్చారు. రెండు, మూడు రౌండ్లలో కొంత మెజార్టీ తగ్గినా చివరికి ఆయనకే విజయం వరించింది.



జాన్సన్‌కు కలిసిరాని మిత్ర వాత్సల్యం..

తాము ఎవరిని బరిలో ఉంచినా గెలుస్తారన్న అతి విశ్వాసంతో కేటీఆర్ సిట్టింగ్‌ను కాదని తన మిత్రుడైన భూక్యా జాన్సన్ నాయక్‌కు ఖానాపూర్‌లో బీఆర్ఎస్ టికెట్ ఇచ్చారు. జాన్సన్ నాయక్‌ను ఎలాగైనా గెలిపించాలని కేసీఆర్, కేటీఆర్‌లు సీరియస్‌గా తీసుకొని నియోజకవర్గంలో భారీ సభలు పెట్టారు. అయినా జాన్సన్ నాయక్‌కు ఏమాత్రం కలిసి రాక ఓటమి చెందారు. స్థానికేతరుడు, పార్టీ కార్యకర్తలకు ఏమాత్రం పరిచయం లేకపోవడం, ద్వితీయ శ్రేణి నాయకుల్లో సమన్వయం లేకపోవడం వంటి కారణాలు బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు.

రాథోడ్‌కు తప్పని పరాజయం...

ఈసారి కూడా మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ పరాజయాన్ని చవిచూశారు. 2014 ఎన్నికల్లో ఆయన కుమారుడు రితీష్ రాథోడ్ టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో రితీష్ రాథోడ్‌పై బీఆర్ఎస్ అభ్యర్థి రేఖానాయక్ గెలిచారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటి చేసిన రమేష్ రాథోడ్ ఆ ఎన్నికల్లోనూ రేఖానాయక్ పై ఓడిపోయారు. ఈ సారీ ఎలాగైనా గెలువాలన్న ప్రణాళికతో రమేష్ రాథోడ్ బీజేపీ నుంచి బరిలో దిగారు. పార్టీలో దిగువ శ్రేణి నాయకులు సరైన పద్ధతిలో పనిచేయలేదని ఆరోపణలు ఉన్నాయి. వనరులను సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని పరిశీలకులు పేర్కొంటున్నారు.

అంబరాన్నంటిన బీజేపీ సంబురాలు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

అసెంబ్లీ ఎన్నికలలో నిర్మల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి విజయం సాధించడంలో ఆదివారం కార్యకర్తలు చేసిన సంబరాలు అంబరాన్ని అంటాయి. ఊరురా టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పొట్టపెల్లి(కే) గ్రామంలో యువత పెద్ద ఎత్తున గ్రామ కూడలి వద్ద సంబరాలు నిర్వహించారు. నిర్మల్ ప్రజలు ఇంతటి ఘన విజయం కట్టబెట్టినందుకు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని నాయకులు అయిండ్ల భూపాల్‌రెడ్డి, సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ తెలిపారు.

కుభీర్ : మండల కేంద్రమైన కుభీర్‌తో పాటు పార్డి(బి), పల్సి, సోనారి, గోడపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం ముధోల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఘనవిజయం సాధించడంతో మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టపాసులు పేల్చి విజేయబేరిని మోగించడంతో సంబరాలు జరుపుకున్నారు. దీంతో మండలంలో ఉన్న ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు గ్రామంలో ఉన్న ప్రతి ఒక కార్యకర్త కృషితో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్, దత్తాత్రి, గంగాశేఖర్, సంతోష్, చంద్రశేఖర్, గడ్డం నారాయణ, లింబాద్రి, గ్రామస్తులు, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకే మొగ్గు

నవతెలంగాణ-ముధోల్

ముధోల్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకే ఆధిక్యం వచ్చింది. నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ 1372 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బీజేపీ అభ్యర్థికి 751, బీఆర్ఎస్‌కు 335, కాంగ్రెస్‌కు 99, బీఎస్పీకి 35, స్వతంత్ర అభ్యర్థులకు 44, ఓట్లు వచ్చాయి. తిరస్కరణకు 143 ఓట్లు గురయ్యాయి. ఎక్కువ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తిరస్కరణకు గురికావడం గమనార్హం.

అందరిని కలుపుకొనిపోతా..

నవతెలంగాణ-ముధోల్

ముధోల్ నియోజకవర్గంలో అందరిని కలుపుకొని పోతానాని ఎమ్మెల్యేగా గెలిపొందిన బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావు పటేల్ అన్నారు. జిల్లా కేంద్రంమైన నిర్మల్‌లో కౌంటింగ్ కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నన్ను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా వ్యతిరేకతనే కారణమా..?



నవతెలంగాణ-ముధోల్

ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి ఘోర ప్రభావం చెందారు. పార్టీ పట్ల, స్థానిక ద్వితీయ శ్రేణి నాయకుల పట్ల ప్రజలు అసంతృప్తి ఉండటంతో ముధోల్‌లో బీజేపీ ఎమ్మెల్యే గెలుపొందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పట్ల ప్రజలు ఈసారి ఆసక్తి చూపలేదు. గ్రామాల్లో దళితబంధు, బీసీలకు రుణాల్లో బీఆర్ఎస్ నాయకులు చేతివాటం ప్రదర్శించటంతో పాటు ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతో ఓటర్లు బీజేపీ పట్ల మొగ్గు చూపారు. దీనికి తోడు బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్ గత పది సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం కలిసి వచ్చింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి మూడవ స్థానానికి పడిపోయాడు. అయితే మళ్లీ బీజేపీలో చేరారు. పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. యువత పెద్ద సంఖ్యలో బీజేపీ పార్టీకి మద్దతుగా పనిచేయడంతో గెలుపుకు దోహదం చేశాయి. దీనికి తోడు బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వైఖరి నచ్చక పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరటంతో బీజేపీకి అదనపు బలం చేకూరింది. ప్రతీ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మండల నాయకుల గురించి వ్యతిరేకంగా త్రీవంగా ప్రచారం చేశారు. బైంసాలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారం కూడా బీజేపీ గెలుపుకు సహాయ పడ్డాయి. అలాగే నిర్మల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ కూడా కలిసి వచ్చింది.

కాంగ్రెస్ నాయకుల గెలుపు సంబురాలు



నవతెలంగాణ-సిరికొండ


రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడంతో మండల కేంద్రంలో ఆదివారం కార్యకర్తలు గెలుపు సంబురాలు చేసుకున్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యేగా వెడ్మ బొజ్జు విజయం సాధించడంతో ఆదివాసీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, టపాకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. పేదింటి బిడ్డను మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపిన కార్యకర్తలకు, ఆదివాసీలకు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాండు, అమృత్ రావ్, సంతోష్, బండు, కృష్ణ పాల్గొన్నారు.

ఈ విజయం ప్రజలదే..!

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పేదవాడినైన నాకు ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టి అసెంబ్లీకి పంపించడం ఎంత గర్వంగా ఉందని అన్నారు. అర్థబలం, అంగబలం ఉన్న ప్రత్యర్థులను కాదని, నన్ను ఆధరించి గెలిపించిన ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. కోట్ల రూపాయాలు ఉంటేనే రాజకీయాలకు రావచ్చని అందరూ అనుకుంటారని అన్నారు. కాని పేదవాడినైన నన్ను ఇక్కడి ప్రజలు గెలిపించి, అలాంటి ఆలోచనను పటా పంచలు చేశారని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తానని తెలిపారు. ఎన్నిల అధికారి నుంచి గెలుపు ధృవీకరణ పత్రం అందుకున్న సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు.



భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే పాయల్

- ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తానని హామీ
- గెలుపుపై సంబరాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజలు తనను అభిమానించి, నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా గెలుపుపై ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను గెలవడం కోసం ప్రతి కార్యకర్త నాయకుడు ఎంతగానో కృషి చేశారానికి వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి చేపట్టకపోయినప్పటికీ కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. మూడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యపై నిరంతరం పోరాడమన్నారు. మూడుసార్లు ఓడిపోయినప్పటికీ కార్యకర్తలు తనని వదిలి వెళ్లలేదంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఎల్లప్పుడు తన వెంటే ఉంటూ తన గెలుపుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. తన గెలుపు ప్రజల గెలుపని తనకు మెజారిటీ ఇచ్చినందుకు అదిలాబాద్ ప్రజలు, ఆయా సంఘాలు, కులాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను కార్యకర్తలు నాయకులు భుజాలపైన ఎత్తుకొని అభినందనలు తెలిపారు. టీటీడీసీ నుంచి పార్టీ కార్యాలయం వరకు శ్రేణులు ర్యాలీ నిర్వహించి సంబరాలు చేశారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చూస్తాం



నవతెలంగాణ-జన్నారం

ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తామని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్, సీనియర్ నాయకులు సింద్దం చంద్రయ్య అన్నారు. ఆదివారం గ్రామంలోని బీసీ కాలనీలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసి ఆ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారిని బీసీ కాలనీవాసులు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటామని పేర్కొన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

అహంకారం ఓడి ఆత్మాభిమానం గెలిచింది



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య జరిగిన ఎన్నిక అహంకారానికి, ఆత్మాభిమానానికి మధ్య జరిగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో గడ్డం వివేక్ వెంకటస్వామి గెలుపు అనంతరం ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పార్టీ అభ్యర్థి గెలుపుతో చెన్నూర్ నియోజకవర్గ ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదలు తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అందరికి అందేలా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారం చేపట్టబోతున్నందున ఆ రోజు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా రాష్ట్ర ప్రజలు పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కర్ణాటక తరహాలో ఇక్కడ కూడా ప్రజలకు లబ్ది చేకూరేలా పథకాలను అమలు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఈ ఫలితాలే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రౌండ్‌రౌండ్‌కు ఉత్కంఠ రేపిన కౌంటింగ్

- కౌంటింగ్ మధ్యలో వెళ్లిపోయిన జోగు రామన్న



టీటీడీసీలో ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. ఆదివారం టీటీడీసీలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి 500 మీటర్ల దూరంలో బ్యారీగేట్లు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రంలో లోనికి పోలీసుల తనిఖీ చేసి కౌంటింగ్ పాస్ ఉన్నవారిని మాత్రమే అనుమతించారు. కౌంటింగ్ ఏజెంట్లకు సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతి ఇవ్వలేదు. ఉదయం 8 గంటలకు ఈ ఓట్లలెక్కింపు ప్రక్రియ ప్రారంభం మధ్యాహ్నం వరకు పూర్తయింది. మొత్తం 21 రౌండ్ల లెక్కింపులో రౌండ్‌రౌండ్‌కు అభ్యర్థుల్లో ఉత్కంఠ వాతావరణ నెలకొంది. ఓటింగ్ కేంద్రానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్, కాంగ్రెస్ అభ్యర్థి తరపున నాయకులు వచ్చారు. మొదటి రౌండ్ నుంచే బీజేపీ ఆధిక్యం కనబరిచింది. వరుసగా గ్రౌండ్‌కు బీజేపీ అధిక్యం కొనసాగగా బీఆర్ఎస్ అభ్యర్థిలో ఉత్కంఠ నెలకొంది. రెండు మూడు రౌండ్లలో మాత్రమే బీఆర్ఎస్ ఆధిక్యం కనబరిచింది. వరుసగా బీజేపీయే ఆధిక్యం కనబర్చడంతో కౌంటింగ్ మధ్యలోనే బీఆర్ఎస్ అభ్యర్థి జోగురామన్న ఇంటి బాట పట్టారు. కౌంటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులతో కలిసి పర్యవేక్షించి సూచనలు చేశారు. బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. కేఆర్‌కే కాలనీ రూట్‌లోనే కేంద్రం ఉండడంతో దారిని మళ్లించారు. మావల పోలీస్ స్టేషన్ మీదుగా రాకపోకలు జరిగాయి. మొత్తానికి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగింది.

బోథ్‌లో బీఆర్ఎస్ హ్యాట్రిక్



తలమడుగులో సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బోథ్

నియోజకవర్గంలోని బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించింది. బీఆర్ఎస్ తరపున పోటి చేసిన అనిల్ జాదవ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపురావ్‌పై గెలుపొందారు. ఆదివారం జరిగిన లెక్కింపులో బీజేపీపై 23246 ఓట్లతో విజయం సాధించారు. మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన అనిల్ జాదవ్ ప్రజల కోసం పనిచేస్తు వారి గుండెల్లో నిలిచిపోయారు. 20 ఏండ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ వారి క్షేమాల గురించి ఆలోచించారు. ఈ సారి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో ప్రచారంలో కూడా దూసుకెళ్లారు. కార్యకర్తలు, ప్రజలను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. మంచినాయుడిగా పేరు తెచ్చుకున్న ఆయనకు ప్రజలు పట్టం కట్టారు. దీంతో మండల కేంద్రంతో పాటు సోనాల, కౌటా-బి, సాకేర, చింతల్‌బొరి, కంటెగావ్, మర్లపెల్లి, పార్డి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట కార్యకర్తలు టపాసులు పెల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

తలమడుగు : నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్ గెలుపొందాడాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పెలుస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు పిడుగు సంజీవరెడ్డి మాట్లాడుతూ అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సంబరాల్లో ఆ పార్టీ నాయకులు కళ్లెం కరుణాకర్ రెడ్డి, నేతుల గంగన్న, తోట వెంకటేష్, అభిరామిరెడ్డి, ఆసం రవి, వెంకన్న, ఆనంద్, భూత దేవన్న, మేకల రవికాంత్ పాల్గొన్నారు.

వాంకిడి : అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోవ కోవ లక్ష్మి గెలుపొందడంతో ఆదివారం మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కోవ లక్ష్మి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తామన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయాన్ని కైవసం చేసుకుంది. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల్లో పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రజాసేవా భవన్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో శ్రేణులు జెండాలు చేతబట్టుకుని ర్యాలీగా ఎన్టీఆర్ చౌక్‌కు వెళ్లారు. పార్టీ ప్రచార పాటలపై నృత్యాలు చేస్తూ సందడి చేశారు. బాణా సంచా కాల్చి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆదరణపై కంది శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎంతో నమ్మకంతో పార్టీకి అఖండ మెజార్టీని కట్టబెట్టారని, అంతే బాధ్యతతో పార్టీ సైతం ఇచ్చిన హామీలను నెరవేర్చి మాటను నిలబెట్టుకుంటుందని భరోసా కల్పించారు.

నైతిక విజయం మనదే : కంది శ్రీనివాస్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల్లో భౌతికంగా ఓడిపోయినా నైతిక విజయం సాధించామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని, అధైర్యపడొద్దని పేర్కొన్నారు. గెలుపోటములు సహజమని, ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దామని పిలుపు నిచ్చారు. పట్టణంలోని ప్రజాసేవా భవన్‌కు అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. వారందరికీ కంది శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పారు. ఇన్ని రోజులు తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను పక్కాగా అమలు చేస్తామని వెల్లడించారు. ఇక ముందు కూడా ప్రజలపక్షాన నిలబడి సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో క్రీయాశీలక పాత్ర పోశించి కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నారు.

తాంసి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో అధికారాన్ని చేబాట్టబోతున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుకున్నారు. టపాసులు పేల్చి మిఠాయిలను తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు రామన్న యాదవ్, చిన్న రాంరెడ్డి, గంగారెడ్డి, రాకేష్ యాదవ్, నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఖానాపూర్ హస్తగతం

● 34 ఏండ్ల చరిత్రలో కాంగ్రెస్ ఘన విజయం



కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు విజయం పట్ల సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఖానాపూర్ నియోజకవర్గంలో 34 ఏండ్ల తరువాత చరిత్ర తిరగ రాసింది. ఎట్టకేలకు ఆదివారం నాడు వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ గెలుపొందారు. 1989లో కొట్నాక్ భీమ్‌రావ్ ఖానాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆయన అప్పట్లో రాష్ట్ర కేబినెట్‌లో గిరిజన శాఖ మంత్రిగా పనిచేశారు. అప్పటి నుంచి ఈ గడ్డపై కాంగ్రెస్ అభ్యర్థులు ప్రత్యర్థి చేతిలో ఓటమిని చవిచూశారు. ప్రభుత్వ హయాంలో 2009లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో రిటైర్డ్ పోలీసు అధికారి నాగోరావుకు టికెట్టు కేటాయించగా ఆయనపై 750 స్వల్ప మెజారిటీ తో సుమన్ రాథోడ్ టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. తాజాగా 2023లో వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొంది. 34 ఏండ్ల చరిత్ర తిరిగి రాశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. తాజాగా వెలువడిన ఫలితాల్లో వెడ్మ బొజ్జు పటేల్‌కు 52,753 ఓట్లు పోలవ్వగా ప్రత్యర్థి జాన్సన్ నాయక్‌కు 49,117 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ 3,636 వేల మెజారిటీతో విజయం సాధించారు. దీంతో ఆ పార్టీ నాయకులు టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఏది ఏమైనా మూడు దశకం తరువాత ఖానాపూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

నవతెలంగాణ-కడెం

ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి నృత్యాలు చేసి, విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంబరాలకు ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ హాజరై మండల కాంగ్రెస్ నాయకులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గంలో వెడ్మ బొజ్జు పటేల్ గెలిపించినందుకు ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని తాను ఆశించిన విధంగానే ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేశారని అన్నారు. కడెం ప్రాజెక్టును పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని వారు అన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెడ్మ బొజ్జు పటేల్‌ను ఎమ్మెల్యేగా గెలుపొందడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు.



కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్

కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారన్నారు. అలాగే ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసి వెడ్మ బొజ్జు పటేల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తక్కల సత్యనారాయణ, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, పట్టణ అధ్యక్షులు వాజిద్ ఖాన్, అంబారిపేట్ ఇంద్రసేన యూత్ అధ్యక్షులు కుమ్మరి రమేష్, మైనార్టీ మండల అధ్యక్షులు బబ్లు, రహీం, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పడిగెల భూషణ్, ఇస్రు, రాజేష్, దేవేందర్‌గౌడ్, అంబారిపేట్ ఎంపీటీసీ కట్ల సింధుజ సాగర్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని తిరుపతి, అల్లంల మల్లేష్ యాదవ్, రెంకల శ్రీను, శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు.

నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

● బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



విజయం సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, సదా ప్రజాసేవలో అందుబాటులో ఉంటానని నిర్మల్ నియోజకవర్గం బీజేపీ నుంచి గెలుపొందిన అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో భారీ మెజార్టీతో గెలుపొందారు. కాగా ఆర్డీఓ రత్న కళ్యాణి చేతుల మీదుగా గెలుపు ధృవీకరణ పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిర్మల్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. గత తొమ్మిదేండ్లుగా ప్రతిపక్షంలో ఉంటూ, ప్రజల మధ్య వారి సమస్యల పట్ల గత అధికార పార్టీని ప్రశ్నిస్తూ వచ్చానన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో విజయాన్ని సాధించి పెట్టారని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు.

కోవ లక్ష్మి గెలుపుపై బీఆర్ఎస్ నాయకుల హర్షం

నవతెలంగాణ-నార్నూర్

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి 20 వేల భారీ మెజారిటీతో గెలుపొందడంపై మండల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి, సంబురాలు జరుపుకున్నారు. ముందుగా వారు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపు కౌంటింగ్ కేంద్రం వద్దకు వెళ్లారు. ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నార్నూర్, గాదిగూడ మండలాల నుంచి 6వేలపైన ఓట్ల మెజారిటీ సాధించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి అభివృద్ధి పనులు చూసే ప్రజలు మరోసారి దీవించారని తెలిపారు. ఇందులో సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు రూపదేవ్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు కైలేస్వరి సాగర్, సుజాత పరమేశ్వర్, కుంర యాదవ్ రావ్, ఎంపీటీసీ కాశావతి ఉత్తం, ఉపసర్పంచ్ విష్ణు, నాయకులు సయ్యద్ ఖాసీం, ఫిరోజ్‌ఖాన్, యాదవ్‌రావ్, కొరాల మహేందర్ ఉన్నారు.

ముధోల్ ఎన్నికల ఫలితాలు

నవతెలంగాణ-ముధోల్

ముధోల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపు వివరాలు ఈవిధంగా ఉన్నాయి. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,49,554 ఓట్లకు గాను 2,00,984 ఓట్లు పోల్ అయ్యాయి. అయితే ఆదివారం ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్‌కు 97,501, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డికి 73,918, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారాయణరావు పటేల్‌కు 15,489, బీఎస్పీ అభ్యర్థి సర్దార్ వినోద్ కుమార్‌కు 3,257, స్వతంత్ర అభ్యర్థులు కాసారం రాజు 291, విజయ్ 1,578, దేవిదాస్ 294, బద్దం బోజారెడ్డి 217, ప్రవీణ్ 252, దత్తురాం 470, జాదవ్ దేవిదాస్ 283, సుధాకర్ 560, మనోహర్ 4,938, సంజీవ్ 1,442, నోటాకు 1903 ఓట్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి కోమల్‌రెడ్డి తెలిపారు.

నిర్మల్‌లో బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గెలుపు

నవతెలంగాణ-నిర్మల్



నిర్మల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కౌంటింగ్ పూర్తయి ఫలితాలను వెల్లడించారు. ఈ ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మొదటి రౌండ్‌లో బీజేపీకి 4,564, బీఆర్ఎస్‌కు 2016, కాంగ్రెస్‌కు 996 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థికి 2548 మెజార్టీ వచ్చింది. మొదటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిపై మెజార్టీతో చివరి 22 రౌండ్‌లో బీజేపీ అభ్యర్థికే అత్యధిక మెజారిటీ వచ్చింది. ఈ మేరకు మహేశ్వర్‌రెడ్డికి 1,06,400, బీఆర్ఎస్‌కు 55, 697, కాంగ్రెస్‌కు 28,642, చివరి రౌండ్ వరకు ఓట్లు వచ్చాయి. కాగా బీఆర్ఎస్‌పై బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి 50,703 మెజార్టీతో గెలుపొందారు.

పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకే ఆధిక్యం

నవతెలంగాణ-నిర్మల్

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో నిర్మల్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌లో సైతం బీజేపీకే ఓట్లు అధికంగా వచ్చాయి. కాగా రెండో స్థానంలో కాంగ్రెస్‌కు, మూడో స్థానంలో బీఆర్ఎస్‌కు ఓట్లు వచ్చాయి. మొత్తం 2,519 పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు పోలయ్యాయి. కాగా ఇందులో బీజేపీకి 1,715, కాంగ్రెస్‌కు 388, బీఆర్ఎస్‌కు 376 పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు నమోదయ్యాయి.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నా..

● బీఆర్ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని మాజీ మంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత 35 ఏండ్లకు పైగా నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావ్యతిరేక పార్టీ గద్దె దిగింది: నిరుద్యోగులు, విద్యార్థులు

నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభిప్రాయ వ్యతిరేక నిర్ణయాలతో పాలన కొనసాగించిన బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పారని తెలంగాణ నిరుద్యోగులు, విద్యార్థులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిన సంధర్బంగా ఆదివారం చెన్నూర్ పట్టణంలో విద్యార్థులు, నిరుద్యోగులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా తెలంగాణ కోసం అమరుడైన శ్రీకాంత చారికి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పటాకులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఓడినందుకు స్వీట్లు పంచుకున్నారు. కాంగ్రెస్ నిరుద్యోగుల గురించి ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మహేందర్, బిల్లా విజయ్, రంజిత్ పాల్గొన్నారు.

సిర్పూర్‌లో బీజేపీదే విజయం

- తొలిసారిగా సిర్పూర్(టి)లో బీజేపీ పాగా



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూర్(టి) నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేసింది. నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీల మధ్య హోరాహోరిగా పోటీ సాగినా, చివరికి బీజేపీ అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు విజయం సాధించారు. హరీష్‌బాబుకు 63,043 ఓట్లు రాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పకు 60,000 ఓట్లు వచ్చాయి. 3,043 ఓట్ల మెజార్టీతో పాల్వాయి హరీష్‌బాబు విజయం సాధించారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 43,589 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,26,874 ఉండగా, ఇందులో 1,85,791 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్, బీఎస్పీ, బీజేపీ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థి రావి శ్రీనివాస్ 8,358 ఓట్లకే పరిమితమై నాలుగో స్థానంలో నిలిచారు. నోటాకు 2,183 ఓట్లు వచ్చాయి.

రాజకీయ నేపథ్యం

దివంగత ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తంరావు-రాజ్యలక్ష్మిల దంపతుల కుమారుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు. ఆయన విదేశాలలో వైద్య విద్యను అభ్యసించి వచ్చి హైద్రాబాద్‌లో వైద్యంరంగంలో స్థిరపడ్డారు. 1999లో టీడీపీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్న ఆయన తండ్రి పాల్వాయి పురుషోత్తంరావును ఎన్నికలకు ఒకరోజు ముందు నక్సలైట్లు హతమార్చారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలో తల్లి రాజ్యలక్ష్మి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో రాజ్యలక్ష్మి ఓటమి పాలయ్యారు. 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయాల్లోకి వచ్చిన హరీష్‌బాబు అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి టీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కాంగ్రెస్ నుండి బీజేపీలో చేరిన హరీష్‌బాబు ప్రస్తుత ఎన్నికలలో బీజేపీ నుండి బరిలో నిలిచి బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పను ఓడించారు.

నియోజకవర్గంలో అభ్యర్థులకు వచ్చిన ఓట్లు వివరాలు

1	కోనేరు కోనప్ప	(బీఆర్ఎస్)	60,000
2	ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్	(బీఎస్పీ)	43,589
3	రావి శ్రీనివాస్	(కాంగ్రెస్)	08,358
4	పాల్వాయి హరీష్‌బాబు	(బీజేపీ)	63,043
5	కామ్రె నగేష్	ఇండియన్ ప్రజాబంధు పార్టీ	624
6	గంతిదాస్ కోబ్రగడె	న్యూ ఇండియా పార్టీ	245
7	జాడి దీపక్	రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా	233
8	డొంగ్రి ప్రవీణ్‌కుమార్	ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ	357
9	పర్చకి కేశవరావు	గోండ్వానా గణతంత్ర పార్టీ	303
10	రాంటెంకి అజయ్‌కుమార్	ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ	1,080
11	యెల్ములె మనోహర్	స్వతంత్ర్య	1,808
12	దాసరి వెంకటేష్	స్వతంత్ర్య	1,295
13	దేశగాని సాంబశివగౌడ్	స్వతంత్ర్య	1,309
14	నోటా		2,183

మొదటి నుండీ బీజేపీదే ఆధిక్యత


సంబరాల్లో విజయ కేతనం చూపుతున్న పాల్వాయి హరీష్ బాబు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజవకర్గంలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం నెలకొంది. మొదటి ఐదు రౌండ్ల వరకు బీజేపీ అభ్యర్థి హరీష్‌బాబు ఆరు వేల పై చిలుకు మెజార్టీతో ముందంజలో ఉన్నా, తర్వాత మెజార్టీ తగ్గుతూ రావడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఆందోళన నెలకొంది. కాగా మొదట్లో వచ్చిన మెజార్టీ తగ్గుతూ వస్తున్నా, ఏ రౌండ్‌లో కూడా బీజేపీ ఆధిక్యాన్ని అడ్డుకోలేకపోయాయి. 19వ రౌండ్‌కు వచ్చే సరికి బీజేపీ ఆధిక్యత 2,236కు పడిపోయింది. ఈ దశలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురైనా, చివరి రెండు రౌండ్లలో బీజేపీనే ఆధిక్యత కనబర్చడంతో విజయం సాధించింది. ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే మొదటి రౌండ్‌లోనే బీజేపీ 1,124 ఓట్ల ఆధిక్యత కనబర్చింది. ఈ ఆధిక్యత రెండో రౌండ్‌కు వచ్చే సరికి 4,378, మూడో రౌండ్‌కు వచ్చే సరికి 4,891, నాలుగో రౌండ్‌కు వచ్చే సరికి 5,400, ఐదో రౌండ్‌కు వచ్చే సరికి 6,221కు చేరుకుంది. తర్వాత నుండి బీఎస్పీ, బీఆర్ఎస్ అభ్యర్థులు కొన్ని రౌండ్లలో ఆధిక్యత కనబర్చినా, బీజేపీ ఆధిక్యాన్ని అధిగమించలేకపోయాయి. దీనితో చివరి 21వ రౌండ్ వరకు కూడా బీజేపీనే ఆధిక్యత కనబరుస్తూ వచ్చింది.

చింతలమానేపల్లి : సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీష్ బాబు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుతూ, బాణాసంచాలు కాల్చారు.

సిర్పూర్(టి) : గత నెల 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీష్‌బాబు సమీప బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పపై ఘన విజయం సాధించిన సందర్భంగా మండలకేంద్రంలో, వివిధ గ్రామాల్లో బీజేపీ శ్రేణులు పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం గత 15 ఏండ్ల నుంచి ఆంగ్ల వలస పాలనలో నియోజకవర్గం, గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారన్నారు. అధ్యక్షుడు ఎలుములె శంకర్, దివాకర్, సాయి, మహేష్, అశోక్ పాల్గొన్నారు.

అంతటా ఉత్కంఠ

- ప్రతి నోటా ఫలితాల మాట
- బోసిపోయిన పట్టణం
- ఆలస్యంగా ఫలితాల ప్రకటనపై జర్నలిస్టుల ఆందోళన


ఆసిఫాబాద్‌లో జనాలు లేక బోసిపోయిన మార్కెట్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి సరైన ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఆదివారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ఉదయం నుండి ప్రతి ఒక్కరిలో ఉత్కంఠ రేపింది. ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో జిల్లాలోని రెండు నియోజకవర్గాల నుండి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

అంతటా ఉత్కంఠ..

ఎలక్షన్ ప్రక్రియ పూర్తయి బ్యాలెట్ బాక్సులు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. ఆదివారం కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో అంతట ఉత్కంఠ గా మారింది. ఉదయం నుంచి ప్రజలు టీవీల వద్ద అతుక్కుపోగా, ఉత్కంఠ గా ఫలితాల కోసం ఎదురు చూడడం కనిపించింది. కౌంటింగ్ కేంద్రం వద్ద పెద్ద ఎత్తున కార్యకర్తలు పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద నిలబడి ఫలితాల కోసం ఎదురుచూశారు. జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వాములు ఒకే చోట గుమికూడి టీవీలు చూడడం కనిపించింది. కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ వద్ద మీడియా సోదరులతో పాటు అధికారులు ఫలితాలు చూస్తుండడం కనిపించింది.

ప్రతి నోటా ఫలితాల మాట..

అసెంబ్లీ ఫలితాలు నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ప్రతి నోట ఫలితాల మాట కనిపించింది. చిన్నవారి నుండి పెద్దవారి వరకు ఫలితాలపై ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. ఏ పార్టీ వస్తే ఏం జరుగుతుందనేది మాట్లాడడం కనిపించింది. మొత్తం మీద రెండు నెలల నుంచి సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది.

బోసిపోయిన పట్టణం..

అసెంబ్లీ ఫలితాలు నేపథ్యంలో ఉదయం నుంచి అందరూ టీవీల వద్ద ఉండడంతో జిల్లా కేంద్రం బోసిపోయింది. ప్రతిరోజు పట్టణంలోని కూరగాయల మార్కెట్ రద్దీగా కనిపించగా ఆదివారం అదేది లేకుండా పోయింది. కూరగాయలు అమ్మేవారు కూడా సెల్ ఫోన్‌లో ఫలితాలు చూస్తూ కనిపించారు. ఏది ఏమైనా అందరూ ఫలితాల వైపు మొగ్గు చూపడంతో పట్టణ రహదారులు, రద్దీ ప్రాంతాలు జనాలు లేక బోసిపోయాయి.

జర్నలిస్టుల ఆందోళన..

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా 9 గంటల వరకు రాష్ట్రంలోని వివిధ కేంద్రాల ఒకటి, రెండు రౌండ్ ఫలితాలు వెలువడినప్పటికీ జిల్లా కేంద్రంలో ఫలితాలు ఇవ్వకపోవడంపై కౌంటింగ్ సెంటర్‌లో ఉన్న జర్నలిస్టులు ఆందోళన తెలిపారు. కలెక్టర్ బోర్కడ హేమంత్ వారి వద్దకు వచ్చి ఫలితాలు త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో వెనక్కి తగ్గారు.



ఆసిఫాబాద్ లెక్కింపు కేంద్రం వద్ద వివిధ పార్టీల కార్యకర్తలు

కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ సంబరాలు

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియాలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు గెలుపొందడంతో కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. డీజే సౌండ్ల మధ్య డాన్సులు చేస్తూ, వాడవాడలా పటాకులు కాల్చారు. టీడీపీ నాయకులు శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలోని కార్మికుల విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టీడీపీ నాయకులు మాట్లాడుతూ అహంకారపూరితమైన బీఆర్ఎస్ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. బీజేపీ మతపరమైన రాజకీయాలకు తెలంగాణలో చోటు లేదని నిరూపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తెనుగు లావణ్య-దేవేందర్, మేకల దాసు, నాయకులు వనపర్తి రాజేష్ పాల్గొన్నారు.

మంచిర్యాల కాంగ్రెస్ హస్తగతం

- మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం
- ఉమ్మడి జిల్లాలో అత్యధిక మెజారిటీ ప్రేమ్‌సాగర్ సొంతం
- 30వేల మెజారిటీ దాటిన గడ్డం బదర్స్

నవతెలంగాణ-హాజీపూర్

శాసన సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగింది.మంచిర్యాల జిల్లా లోని మూడు నియోజక వర్గాలైన చెన్నూర్, మంచిర్యాల,బెల్లంపల్లి లలో ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలుపొందారు.చెన్నూర్ లో మాజీ ఎంపీ గడ్డం వివేక్,మంచిర్యాల లో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,బెల్లంపల్లి లో మాజీ మంత్రి గడ్డం వినోద్ లు గెలుపొందారు.వీరు మొదటి రౌండ్ నుండే లీడ్ లో వుంటూ వచ్చారు.చివరి ఫలితాల వరకు భారీ మెజారిటీ సొంతం చేసుకున్నారు.

ఊహించని మెజారిటీ..

మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు ఉ జిల్లాలోనే భారీ మెజారిటీ వచ్చింది.రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల్లో రెండవ మెజారిటీ సొంతం చేసుకున్నారు. ఈ యనకు 105945 ఓట్లు రాగా సమీప బీజేపీ అభ్యర్థికి అనూహ్యంగా 39829 ఓట్లు వచ్చాయి. దీంతో ప్రేమ్ సాగర్‌రావు 66116 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు కేవలం 37989 ఓట్లతో మూడవ స్థానంలో ఉన్నారు. ఇక చెన్నూర్‌లో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ చేతిలో 37513 ఓట్ల తేడాతో ఘోర పరాభవం చవి చూశారు. వివేక్‌కు 87529 ఓట్లు రాగా, సుమన్‌కు 50016 ఓట్లు వచ్చాయి. 37513 ఓట్ల మెజారిటీతో వివేక్ గెలుపొందారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి దుర్గం అశోక్ కేవలం 3812 ఓట్లతో డిపాజిట్ కోల్పోయారు. బెల్లంపల్లిలో ముందు నుండి ఊహించి నట్లు మెజారిటీ వచ్చింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్‌కు 82217 ఓట్లు రాగా, సమీప అభ్యర్థి బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు 45339 ఓట్లు పోలయ్యాయి. చిన్నయ్య ముందుగానే ఓటమి భయంతో కనీసం కౌంటింగ్ కేంద్రంకు కూడా రాలేదు. ఆయన అనుచరులు కూడా లేకుండా పోయారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి అమరాజుల శ్రీదేవికి నామ మాత్రంగా 3812 మాత్రమే పోలయ్యాయి.



సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

మల్లల్ల లోని కౌంటింగ్ కేంద్రం ముందు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొదలు నుంచి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు మొదలు పెట్టారు. ఎగ్జిట్ పోల్స్‌తో వారి గెలుపు తథ్యం అంటూ మొదటి నుండి సంబరాల్లో మునిపోయారు. మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు పాటలతో కౌంటింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ శ్రేణులు హల్ చల్ చేశారు.

ధ్రువీకరణ పత్రాలు అందుకున్న విజేతలు

గెలుపొందిన మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు ఆర్వో నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. చెన్నూర్ వివేక్ కుటుంబ సభ్యులతో కలిసి పత్రం అందుకున్నారు. వినోద్ కార్య కర్తలతో కలిసి గెలుపు సంబరాలు చేసుకున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రేమ్ సాగర్ రావుకు పలువురు అభినందన తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి సీఐ,ఎస్సైలతో కలిసి ప్రేమ్ సాగర్ రావు కు శుభాకాంక్షలు తెలిపారు. పీఎస్ఆర్ మద్దతుదారులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. కౌంటింగ్ కేంద్రం ముందు డీజే , డప్పులతో, బాన సంచాతో హల్చల్ చేశారు.

ఎక్స్ ఆర్మీతో హల్‌చల్

మంచిర్యాల అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సొంతంగా మాజీ ఆర్మీ టీమ్‌తో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద సుమారు 10 మందితో ఓ ప్రత్యేక భద్రత వలయంలో కౌంటింగ్ కేంద్రం లోకి చేరుకున్నారు. అనుచరులు, కార్యకర్తల తాకిడి ఎక్కువగా వుంటుందని, ఆయన గెలుపు మొందుగానే ఊహించి సొంతంగా భద్రత ఏర్పాట్లు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన అనుచరులు భారీగా రావడంతో పోలీస్‌లు ఆపలేక పోయారు. కర్ణాటక మంత్రి కేవస్ మనియప్ప కౌంటింగ్ కేంద్రానికి వచ్చి అభ్యర్థుల మెజారిటీపై వాకబు చేశారు.

బెల్లంపల్లిలో హస్తం హవా..
కారు బేజారు..

- అత్యధిక మెజార్టీతో గడ్డం వినోద్ గెలుపు
- 36,878 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ ఘన విజయం
- సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-కాసిపేట

బెల్లంపల్లిలో హస్తం హవా కొనసాగగా.. కారు బేజారైంది. ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ 87,217 ఓట్లతో ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై 36,878 మెజార్టీతో ఘన విజయం సాధించారు. దుర్గం చిన్నయ్యకు 45,339 ఓట్లతో రెండవ స్థానానికి పడిపోయారు. బీజేపీ అభ్యర్థి అమురాజుల శ్రీదేవికి 3812 ఓట్లతో సరిపెట్టుకుంది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించారు. మొత్తం 14 టేబుల్స్, 17 రౌండ్స్‌లో కౌంటింగ్ చేపట్టారు. తొలి రౌండ్ నుంచే గడ్డం వినోద్ ఆధిక్యతను చాటుకుంటూ ముందుకు వెళ్లారు. 8 గంటలకు మొదలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలు కాగా పోస్టల్ బ్యాలెట్ మొదలుకొని కాంగ్రెస్ తన ఆధిక్యతను ప్రతి రౌండ్లో నిలబెట్టుకుంటూనే వచ్చింది. గడ్డం వినోద్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ప్రతి రౌండ్లో రెట్టింపు ఆధిక్యతను ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌లో వెలువడుతున్న ఫలితాలు అత్యంత ఉత్కంఠ నెలకొంది. ఫలితాలు వార్ వన్ సైడ్ మాదిరిగా గెలుపు కాంగ్రెస్ వైపుగా దూసుకుంటూ వెళ్ళింది. తొలి రౌండ్ తోనే గడ్డం వినోద్ 2037 ఓట్ల ఆధిక్యతతో తన విజయ కేతనానికి శ్రీకారం చుట్టాడు. రెండో రౌండ్‌లో 4382, మూడో రౌండ్‌లో 6,471, నాలుగు 10,414, ఐదు 13,290, ఆరు 15,819, ఏడు 18,843, ఎనిమిదవ రౌండ్లో 22,613, తొమ్మిదవ రౌండ్‌లో 24,931, పదో రౌండ్ 27,373, 11 రౌండ్లో 29,339, 12వ రౌండ్‌లో 30798, 13వ 31,469, 14 రౌండ్‌లో 70,141, 15 రౌండ్‌లో 74,843, 16 రౌండ్‌లో 80,241, చివరి రౌండ్ 17 ముగిసే వరకు గడ్డం వినోద్ కు 82,217 ఓట్లు రాగా 36,878 మెజార్టీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు.

కాంగ్రెస్‌కు పట్టంగట్టిన చెన్నూర్ ఓటర్లు

- 37,189 ఓట్ల మెజార్టీతో గడ్డం వివేక్ గెలుపు

నవతెలంగాణ-జైపూర్

అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టంగట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ఆదివారం ఓట్ల లెక్కింపు ప్రారంభించిన ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యత కనబర్చింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై 37,189 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ విజయం సాధించారు. 227 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను 17 రౌండ్లుగా విభజించి ఓట్లు లెక్కించారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు 85,916 ఓట్లు పోల్ కాగా బీఆర్ఎస్‌కు 50,431 ఓట్లు పోల్ అవ్వడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభించిన మొదటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యతను ప్రదర్శించడంతో ఓట్ల లెక్కింపు మధ్యలోనే బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ కౌంటింగ్ కేంద్రం నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన సుమన్ చెన్నూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పర్చాలని ఆకాంక్షించారు.

కార్మిక క్షేత్రంలో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ

నియోజకవర్గం పరిధి కార్మిక క్షేత్రం ఓటర్లు కాంగ్రెస్‌ను ఆదరించారు. మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలకు సంబంధించిన పోలైన ఓట్లలో బీఆర్ఎస్ అభ్యర్థికి సుమారుగా 16,330 మెజార్టీని కార్మిక క్షేత్రం ఓటర్లు కట్టబెట్టారు. అక్కడి నుండి వెనక్కి తిరిగి చూడకుండా ప్రతి రౌండ్‌లోనూ మెజార్టీని



నమోదు చేసుకుంటూ 37 వేల 189 ఓట్ల మెజార్టీతో వివేక్ గెలుపొందారు. 2018-19 ఎన్నికలతో పోల్చితే సుమారుగా 10 వేల మెజార్టీని కాంగ్రెస్ నమోదు చేసుకుంది. 2018-19 సాధారణ ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుత బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతపై ప్రస్తుత సిటింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ సుమారుగా 28 వేలపై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

గ్రామ పంచాయతీల వారీగా ఆధిక్యం

చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో గల క్యాతన్‌పల్లి, మందమర్రి, చెన్నూర్ మున్సిపాలిటీలతో పాటు జైపూర్, భీమారం, కోటపల్లి మండలాల పరిధిలో గల ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ఆధిక్యత కనబర్చింది. 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్‌కు అధికంగా ఓట్లు పోల్ కావడంతో మొదటి 10 రౌండ్ల లెక్కింపుతోనే కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్న సంకేతాలు వెలువడ్డాయి. మున్సిపాలిటీ ఓటర్లతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠంగా కొనసాగిన పోలింగ్ సరళి అభ్యర్థులకు అంతు చిక్కకుండా పోయింది. సైలెంట్ ఓటింగ్‌గా అభివర్ణించిన కాంగ్రెస్ పార్టీతో పాటు అధికార బీఆర్ఎస్ అభ్యర్థి సైతం బీఆర్ఎస్ వైపు సైలెంట్ ఓటింగ్ నడుస్తుందనగ గమనార్హం..అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరిన అధికార సిట్టింగ్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు బదులుగా అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండని అభ్యర్థించిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామిని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించారు.



ఆదిలాబాద్‌లో కమల వికాసం..!

- తొలిసారి విజయం సాధించిన పాయల్ శంకర్
- జోగు రామన్న, కంది శ్రీనివాస్‌రెడ్డికి తప్పని ఓటమి
- అంతగా ప్రభావం చూపించని స్వతంత్రులు
- ఉత్కంఠ పోరులో బీజేపీని వరించిన గెలుపు

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్, ఆదిలాబాద్ అర్బన్

ఆదిలాబాద్ గడ్డపై తొలిసారి బీజేపీ జెండా ఎగిరింది. ఎమ్మెల్యేగా విజయం కోసం దాదాపు దశాబ్దానికి పైగా తీవ్రంగా శ్రమించిన పాయల్ శంకర్‌కు తొలి గెలుపు దక్కింది. ఆదిలాబాద్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలనే ఆ పార్టీ శ్రేణుల కల ఎట్టకేలకు నెరవేరినట్లయింది. ఉమ్మడి జిల్లాలో తొలిసారి నాలుగు స్థానాలను కైవసం చేసుకున్న కమలం పార్టీ ఇందులో ఆదిలాబాద్ గడ్డపై కూడా కాషాయ జెండా ఎగురవేసింది. మూడు సార్లు పోటీ చేసి ఓటమి పొందిన పాయల్ శంకర్ నాలుగో ప్రయత్నంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి జోగు రామన్నపై విజయం సాధించి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీయడం..పోటీలో బలమైన ప్రత్యర్థులు ఉన్నా తట్టుకొని విజయం సాధించారు. మరోవైపు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది..ఒకసారి మంత్రిగా పనిచేసి బలమైన నాయకుడిగా ఉన్న జోగు రామన్న తాజా ఎన్నికల్లో ఓటమి పొందడం ఆ పార్టీ శ్రేణులను నిరాశకు గురిచేశాయి. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీచినా..అత్యధిక స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చినా ఆదిలాబాద్‌లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి ఓటమి పొందడం ఆ పార్టీ శ్రేణులను నిరాశకు గురిచేశాయి. శ్రీనివాస్‌రెడ్డి మూడో స్థానానికి పరిమితమయ్యారు. మిగితా పలువురు స్వతంత్రులు, రిజిస్ట్రేషన్ కలిగిన పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థుల ప్రభావం తాజా ఎన్నికల్లో అంతగా కనిపించలేదు.



ఉత్కంఠ పోరులో విజయం..!

ఆదిలాబాద్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8గంటలకు ప్రారంభమైంది. తొలి నుంచి పాయల్ శంకర్, జోగు రామన్న మద్య పోటీ కొనసాగింది. పాయల్ శంకర్ తొలి రౌండ్ నుంచి ఆధిక్యం సాధిస్తూ వచ్చారు. 21 రౌండ్ల లెక్కింపులో కేవలం రెండు రౌండ్లలోనే రామన్నకు ఆధిక్యం వచ్చింది. మిగితా అన్ని రౌండ్లలోనూ పాయల్‌దే పైచేయి కనిపించింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ ఆయనకే అధికంగా వచ్చాయి. చివరకు జోగు రామన్నపై 6147ఓట్లతో విజయం సాధించారు. మరోపక్క 2012 నుంచి ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఆయన విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. 2012లో తొలిసారి టీడీపీ నుంచి పోటీ చేయగా.. మరోసారి వరుసగా 2014, 2018 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి జోగు రామన్న చేతిలో ఓడిపోయారు. ఓడిపోయినా మూడుసార్లు ద్వితీయస్థానంలో ఉంటూ వచ్చారు. ఇప్పటికే మూడుసార్లు ఓడిపోయినా..ఏ మాత్రం అధైర్యపడకుండా తాజా ఎన్నికల్లోనూ బీజేపీ నుంచి పోటీ చేసి నాలుగో ప్రయత్నంలో విజయం సాధించారు. గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ప్రచారం నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను ఆయన వైపు తిప్పుకోవడంలో సఫలీకృతుడయ్యారు. విజయం సాధించిన అనంతరం భావోద్వేగానికి గురయ్యారు. రిటర్నింగ్ అధికారి బి.స్రవంతి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గలో తొలిసారి కమలం వికసించడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతోంది.

ఈ గెలుపు బీజేపీ శ్రేణులు, పురుషోత్తమ్‌రావుకు అంకితం

- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

సిర్పూర్ ఎమ్మెల్యేగా తనపై నమ్మకంతో బీజేపీ గెలుపుకై ఆహర్నిషలు కష్టపడ్డ పార్టీ శ్రేణులు, దివంగత ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తమరావుకు ఈ గెలుపు అంకితమని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం మాట్లాడారు. కొన్ని వర్గాలు తమకు దూరం కావడంతో మెజారిటీ తగ్గిందని, భవిష్యత్తులో అన్ని వర్గాలను కలుపుకుని సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామన్నారు. ప్రజలందరికీ చేదోడుగా అందుబాటులో ఉంటానని, తన గెలుపులో చైతన్యాన్ని ప్రదర్శించిన బీజేపీ శ్రేణులు, సిర్పూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో పురుషోత్తమరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉండగా కేవీ నారాయణ రావు చీఫ్ విప్ ఉన్నారని, ఇదే తరుణంలో సుల్తాన్ అహ్మద్ రావడంతో త్రిముఖ పోరులో పురుషోత్తమరావు విజయం సాధించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొనగా అదే తరహాలో విజయం సాధించామన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యేగా మూడు సార్లు కాకలు తీరిన కోనేరు కోనప్ప ఓవైపు, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు, వీఆర్‌ఎస్ తీసుకున్న అడిషనల్ డీజీపీ ఆర్‌ఎస్ ప్రవీణ్ మరో వైపు ఉన్నప్పటికీ సిర్పూర్ నియోజకవర్గానికి బలమైన నాయకత్వాన్ని ఇవ్వాలన్న ఆకాంక్షతో పనిచేశామన్నారు. అధికారం శాశ్వతం కాదని, కోనేరు కోనప్ప అహంకారంతోనే సిర్పూర్ ప్రజల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తానన్నారు. జాతీయ రహదారి పూర్తి చేయడంతోపాటూ తుమ్మిడి హెట్టికి జాతీయ హోదా కల్పిస్తామని స్పష్టం చేశారు.



మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి

నవతెలంగాణ-కాసిపేట

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత చారి అని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో ముత్యంపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాసోజు శ్రీకాంతచారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి సిలోజు మురళి, గ్రామ అధ్యక్షుడు చింతోజు ప్రభాకర్, కార్యదర్శి సిలోజు శ్రీనివాస్, కోశాధికారి సిలోజు నరసింహా, జనార్ధన్, శంకరయ్య, రమేశ్, రాములు, రాజన్న, రవి, సతీష్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై నాయకులు సంబరాలు జరుకున్నారు. ఆదివారం మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్‌సాగర్ రావు విజయం సాధించిన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎండీ. ఆరీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా అధికారంలో లేకున్నా ప్రేమ్‌సారగ్‌రావ్ సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. రెండు సార్లు ఒడిపోయిన ప్రజల మధ్య ఉన్నందున భారీ మెజారిటీతో విజయం సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధికి పీఎస్‌ఆర్ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెన్న వెంకటస్వామి, చంద్రమౌళి, మహేష్ పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-బెజ్జూరు

అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీష్‌బాబు 3113 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచాలు పేల్చి విజయోత్సవాన్ని నిర్వహించుకున్నారు. స్వీట్లు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వెడ్మా బొజ్జు గెలవడంతో మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మామిడిపల్లి ఇంద్రయ్య, దుమల రమేష్ మాట్లాడుతూ దొరల తెలంగాణకు చమర గీతం పాడి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్టంలో కూడా పార్టీ అధికారంలోకి రావడం అభినందనీయమన్నారు. ఆరు గ్యారంటీ స్కీంలను తప్పకుండా అమలు చేసే విధంగా పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మా బొజ్జూకు 58210 ఓట్లు రాగా, జాన్సన్ నాయక్‌కు,53921 ఓట్లు వచ్చాయి. మూడవ స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేష్‌కు 51518 ఓట్లు వచ్చాయి. డీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బన్సీలాల్ రాథోడ్‌కు 1688 ఓట్లు రాగా, నితావత్ రాజేందర్‌కు 1233 ఓట్లు వచ్చాయి. దీంతో 4289 ఓట్ల మెజార్టీతో బొజ్జు జాన్సన్ నాయక్‌పై గెలిచారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గెలిచిన అభ్యర్థులు

1. సిర్పూర్
అభ్యర్థి : పాల్వాయి హరీష్‌బాబు
సమీప అభ్యర్థి : కోనేరు కోనప్ప
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 63043
మెజార్టీ : 3043

2. చెన్నూర్ (ఎస్సీ)
అభ్యర్థి : వివేక్ వెంకటస్వామి
సమీప అభ్యర్థి : బాల్క సుమన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87541
మెజార్టీ : 37515

3. బెల్లంపల్లి (ఎస్సీ)
అభ్యర్థి : గడ్డం వినోద్
సమీప అభ్యర్థి : దుర్గం చిన్నయ్య
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82217
మెజార్టీ : 36878

4. మంచిర్యాల
అభ్యర్థి : ప్రేమ్‌సాగర్‌రావు
సమీప అభ్యర్థి : రఘునాథ్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 105486
మెజార్టీ : 66116

5. ఆసిఫాబాద్ (ఎస్టీ)
అభ్యర్థి : కోవలక్ష్మీ
సమీప అభ్యర్థి : శ్యాంనాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,951
మెజార్టీ : 22832

6. ఖానాపూర్ (ఎస్టీ)
అభ్యర్థి : వెడ్మ బొజ్జు
సమీప అభ్యర్థి : జాన్సన్ నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 53921
మెజార్టీ : 4289

7. ఆదిలాబాద్
అభ్యర్థి : పాయల్ శంకర్
సమీప అభ్యర్థి : జోగు రామన్న
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66468
మెజార్టీ : 6147

8. బోథ్ (ఎస్టీ)
అభ్యర్థి : అనిల్ జాదవ్
సమీప అభ్యర్థి : సోయం బాపురావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76297
మెజార్టీ : 23023

9. నిర్మల్
అభ్యర్థి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఇంద్రకరణ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 106400
మెజార్టీ : 50,703

10. ముధోల్
అభ్యర్థి : రామారావు పటేల్
సమీప అభ్యర్థి : విఠల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97501
మెజార్టీ : 15489

11. ఆర్మూర్
అభ్యర్థి : పైడి రాకేశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పొద్దుటూరి వినయ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,658
మెజార్టీ : 29,669

12. బోధన్
అభ్యర్థి : పి.సుదర్శన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : షకీల్ ఆమేర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,963
మెజార్టీ : 3,062

13. జుక్కల్ (ఎస్సీ)
అభ్యర్థి : తోట లక్ష్మీకాంతారావు
సమీప అభ్యర్థి : హన్మంత్‌షిండే
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 64,489
మెజార్టీ : 1,152

14. బాన్సువాడ
అభ్యర్థి : పోచారం శ్రీనివాస్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఏనుగు రవీందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76,278
మెజార్టీ : 23,464

15. ఎల్లారెడ్డి
అభ్యర్థి : మదన్‌మోహన్‌రావు
సమీప అభ్యర్థి : జాజాల సురేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 86,989
మెజార్టీ : 24,001

16. కామారెడ్డి
అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
సమీప అభ్యర్థి : కేసీఆర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,652
మెజార్టీ : 6,741

17. నిజామాబాద్ (అర్బన్)
అభ్యర్థి : ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త
సమీప అభ్యర్థి : షబ్బీర్‌అలీ
పోలైన ఓట్లు : 1,84,332
వచ్చిన ఓట్లు : 75,240
మెజార్టీ : 15,387

18. నిజామాబాద్ (రూరల్)
అభ్యర్థి : రేకులపల్లి భూపతిరెడ్డి
సమీప అభ్యర్థి : బాజిరెడ్డి గోవర్ధన్
పోలైన ఓట్లు : 1,95,018
వచ్చిన ఓట్లు : 78,378
మెజార్టీ : 21,963

19. బాల్‌కొండ
అభ్యర్థి : వేముల ప్రశాంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ముత్యాల సునీల్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,417
మెజార్టీ : 4,553

20. కోరట్ల
అభ్యర్థి : డాక్టర్ కే.సంజయ్
సమీప అభ్యర్థి : ధర్మపురి అర్వింద్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,115
మెజార్టీ : 10,305

21. జగిత్యాల్
అభ్యర్థి : డాక్టర్.సంజయ్
సమీప అభ్యర్థి : టీ.జీవన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,243
మెజార్టీ : 15,822

22. ధర్మపురి (ఎస్సీ)
అభ్యర్థి : అడ్లూరిలక్ష్మన్‌కుమార్
సమీప అభ్యర్థి : కొప్పుల ఈశ్వర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 91,393
మెజార్టీ : 22,039

23. రామగుండం
అభ్యర్థి : మక్కాన్‌సింగ్‌ఠాకూర్
సమీప అభ్యర్థి : కోరుకంటి చందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 92,227
మెజార్టీ : 56,794

24.మంథని
అభ్యర్థి : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
సమీప అభ్యర్థి : పుట్టమధు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,03,822
మెజార్టీ : 31,380

25. పెద్దపల్లె
అభ్యర్థి : విజయరమణరావు
సమీప అభ్యర్థి : దాసరి మనోహర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,18,888
మెజార్టీ : 55,108

26. కరీంనగర్
అభ్యర్థి : గంగుల కమలాకర్
సమీప అభ్యర్థి : బండిసంజయ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,438
మెజార్టీ : 3,169

27. చొప్పదండి (ఎస్సీ)
అభ్యర్థి : మేడిపల్లి సత్యం
సమీప అభ్యర్థి : సుంకెరవిశంకర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,395
మెజార్టీ : 37,439

28. వేములవాడ
అభ్యర్థి : ఆదిశ్రీనివాస్
సమీప అభ్యర్థి : లక్ష్మీనర్సింహారావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 71,451
మెజార్టీ : 14,581

29. సిరిసిల్లా
అభ్యర్థి : కేటీఆర్
సమీప అభ్యర్థి : కేకే మహేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 89,244
మెజార్టీ : 29,687

30. మానకొండూరు
అభ్యర్థి : కే.సత్యనారాయణ
సమీప అభ్యర్థి : రసమయిబాలకిషన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,773
మెజార్టీ : 32,365

31. హుజురాబాద్
అభ్యర్థి : పాడికౌశిక్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80,333
మెజార్టీ : 16,873

32. హుస్నాబాద్
అభ్యర్థి : పొన్నంప్రభాకర్
సమీప అభ్యర్థి : ఒడితెల సతీష్‌బాబు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,00,955
మెజార్టీ : 19,344

33. సిద్దిపేట
అభ్యర్థి : టి.హరీశ్‌రావు
సమీప అభ్యర్థి : పూజల హరికృష్ణ
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,109
మెజార్టీ : 81,620

34. మెదక్
అభ్యర్థి : మైనంపల్లి రోహిత్‌రావు
సమీప అభ్యర్థి : పద్మాదేవేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87,126
మెజార్టీ : 10,157

35. నారాయణఖేడ్
అభ్యర్థి : పట్లోళ్ల సంజీవరెడ్డి
సమీప అభ్యర్థి : మహారెడ్డి భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,281
మెజార్టీ : 5,766

36. అంధోల్ (ఎస్సీ)
అభ్యర్థి : దామోదర రాజనర్సింహ
సమీప అభ్యర్థి : చంటి క్రాంతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,14,147
మెజార్టీ : 28,193

37. నర్సాపూర్
అభ్యర్థి : వి.సునీతారెడ్డి
సమీప అభ్యర్థి : ఆవుల రాజిరెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 88,410
మెజార్టీ : 8,855

38. జహీరాబాద్ ఎస్సీ
అభ్యర్థి : కె.మాణిక్యరావు
సమీప అభ్యర్థి : ఏ.చంద్రశేఖర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,913
మెజార్టీ : 13,310

39. సంగారెడ్డి
అభ్యర్థి : చింత ప్రభాకర్
సమీప అభ్యర్థి : జయప్రకాశ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,614
మెజార్టీ : 9,297

40. పటాన్‌చెరు
అభ్యర్థి : గూడెం మహిపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి : కాటా శ్రీనివాస్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,05,387
మెజార్టీ : 7,091

41. దుబ్బాక
అభ్యర్థి : కొత్త ప్రభాకర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : రఘునందన్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97,451
మెజార్టీ : 53,707

42. గజ్వేల్
అభ్యర్థి : కేసీఆర్
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,244
మెజార్టీ : 45,283

43. మేడ్చెల్
అభ్యర్థి : మల్లారెడ్డి
సమీప అభ్యర్థి : వజ్రేష్ యాదవ్
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

44. మల్కాజిగిరి
అభ్యర్థి : మర్రి రాజశేఖరరెడ్డి
సమీప అభ్యర్థి : మైనంపల్లి హనుమంతరావు
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

45. కుత్బుల్లాపూర్
అభ్యర్థి : కేపీ వివేకానందా
సమీప అభ్యర్థి : కూన శ్రీశైలం గౌడ్
పోలైన ఓట్లు : 6,99,042
వచ్చిన ఓట్లు : 1,87,999
మెజార్టీ : 85,576

46. కూకట్‌పల్లి
అభ్యర్థి : మాధవరం కృష్ణారావు
సమీప అభ్యర్థి : బండి రమేష్
పోలైన ఓట్లు : 4,64,807
వచ్చిన ఓట్లు : 1,35,635
మెజార్టీ : 70,387

47. ఉప్పల్
అభ్యర్థి : బండారి లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి : ఎం.పరమేశ్వరరెడ్డి
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

48. ఇబ్రహీంపట్నం
అభ్యర్థి : మల్‌రెడ్డి రంగారెడ్డి
సమీప అభ్యర్థి : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,45,459
వచ్చిన ఓట్లు : 1,25,819
మెజార్టీ : 40,145

49. ఎల్‌బీ నగర్
అభ్యర్థి : డి.సుధీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సామ రంగారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,380
మెజార్టీ : 22,305

50. మహేశ్వరం
అభ్యర్థి : సబితా ఇంద్రారెడ్డి
సమీప అభ్యర్థి : శ్రీరాములు
పోలైన ఓట్లు : 3,02,762
వచ్చిన ఓట్లు : 99,391
మెజార్టీ : 26,158

51. రాజేంద్రనగర్
అభ్యర్థి : ప్రకాశ్‌గౌడ్
సమీప అభ్యర్థి : తోకల శ్రీనివాస్‌రెడ్డి
పోలైన ఓట్లు : 3,24,917
వచ్చిన ఓట్లు : 1,21,283
మెజార్టీ : 32,305

52. శేర్‌లింగంపల్లి
అభ్యర్థి : అరెకపూడి గాంధీ
సమీప అభ్యర్థి : జగదీశ్వర్‌గౌడ్
పోలైన ఓట్లు : 3,57,074
వచ్చిన ఓట్లు : 1,56,577
మెజార్టీ : 46,647

53. చేవెళ్ల (ఎస్సీ)
అభ్యర్థి : కాలే యాదయ్య
సమీప అభ్యర్థి : భీం భరత్
పోలైన ఓట్లు : 1,94,343
వచ్చిన ఓట్లు : 75,483
మెజార్టీ : 502

54. పరిగి
అభ్యర్థి : రామ్మోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : మహేశ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,01,468
వచ్చిన ఓట్లు : 98,536
మెజార్టీ : 24,022

55. వికారాబాద్ (ఎస్సీ)
అభ్యర్థి : ప్రసాద్‌కుమార్
సమీప అభ్యర్థి : మెతుకు ఆనంద్
పోలైన ఓట్లు : 1,74,296
వచ్చిన ఓట్లు : 86,478
మెజార్టీ : 12,672

56. తాండూర్
అభ్యర్థి : మనోహర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పైలెట్ రోహిత్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,73,754
వచ్చిన ఓట్లు : 84,662
మెజార్టీ : 6,543

57. ముషీరాబాద్
అభ్యర్థి : ముఠాగోపాల్
సమీప అభ్యర్థి : అంజన్‌కుమార్ యాదవ్
పోలైన ఓట్లు : 1,53,252
వచ్చిన ఓట్లు : 75,207
మెజార్టీ : 37,797

58. మలక్‌పేట్
అభ్యర్థి : అహ్మద్ మీన్ అబ్దుల్ బలాలా
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

59. అంబర్‌పేట్
అభ్యర్థి : కాలేరు వెంకటేశ్
సమీప అభ్యర్థి : కృష్ణయాదవ్
పోలైన ఓట్లు : 1,45,171
వచ్చిన ఓట్లు : 74,416
మెజార్టీ : 24,537

60. ఖైరతాబాద్
అభ్యర్థి : దానం నాగేందర్
సమీప అభ్యర్థి : విజయారెడ్డి
పోలైన ఓట్లు : 1,53,730
వచ్చిన ఓట్లు : 67,368
మెజార్టీ : 22,104

61.జూబ్లీహిల్స్
అభ్యర్థి : మాగంటి గోపినాథ్
సమీప అభ్యర్థి : మహమ్మద్ అజారుద్దీన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80328
మెజార్టీ : 17,300

62.సనత్‌నగర్
అభ్యర్థి : తలసాని శ్రీనివాస్‌యాదవ్
సమీప అభ్యర్థి : మర్రి శశిధర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,28,263
వచ్చిన ఓట్లు : 72,557
మెజార్టీ : 41,827

63. నాంపల్లి
అభ్యర్థి : మహ్మద్ మజిద్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

64. కార్వాన్
అభ్యర్థి : కేసర్ మోహిద్దిన్
సమీప అభ్యర్థి : అమర్‌సింగ్
పోలైన ఓట్లు : 1,75,865
వచ్చిన ఓట్లు : 83,388
మెజార్టీ : 83,388

65. గోషామహల్
అభ్యర్థి : రాజాసింగ్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

66. చార్మినార్
అభ్యర్థి : మిర్ జుల్ఫికర్ అలీ
సమీప అభ్యర్థి : మేఘరాణి అగర్వాల్
పోలైన ఓట్లు : 226117
వచ్చిన ఓట్లు : 89451
మెజార్టీ : 67025

67. చంద్రాయన్‌గుట్ట
అభ్యర్థి : అక్బరుద్దీన్ ఓవైసీ
సమీప అభ్యర్థి : సీతారామ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,53,771
వచ్చిన ఓట్లు : 99776
మెజార్టీ : 81663

68. యాకుత్‌పుర
అభ్యర్థి : జాఫర్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 316666
వచ్చిన ఓట్లు : 36174
మెజార్టీ : 2130

69. బహదూర్‌పుర
అభ్యర్థి : మహ్మద్ ముబీన్
సమీప అభ్యర్థి : ఇనాయత్ అలీ
పోలైన ఓట్లు : 1,42,446
వచ్చిన ఓట్లు : 89,451
మెజార్టీ : 67,025

70. సికింద్రాబాద్
అభ్యర్థి : పద్మారావు
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 2,62,517
వచ్చిన ఓట్లు : 78,223
మెజార్టీ : 45,240

71 సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)
అభ్యర్థి : లాస్య నందిత
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 1,24,064
వచ్చిన ఓట్లు : 58 9 11
మెజార్టీ : 17,164

72. కొడంగల్
అభ్యర్థి : రేవంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : నరేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,93,940
వచ్చిన ఓట్లు : 1,07,429
మెజార్టీ : 32,532

73. నారాయణపేట్
అభ్యర్థి : పర్ణికారెడ్డి
సమీప అభ్యర్థి : రాజేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,81,708
వచ్చిన ఓట్లు : 84,005
మెజార్టీ : 7,950

74. మహబూబ్‌నగర్
అభ్యర్థి : శ్రీనివాస్ రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 87,227
మెజార్టీ : 18,738

75. జడ్చర్ల
అభ్యర్థి : అనిరుధ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 1,79,652
వచ్చిన ఓట్లు : 89,826
మెజార్టీ : 18,000

76. దేవరకద్ర
అభ్యర్థి : మధుసుధన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వెంకటేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 194,543
వచ్చిన ఓట్లు : 97,271
మెజార్టీ : 500

77. మక్తల్ (కాంగ్రెస్)
అభ్యర్థి : శ్రీహరి
సమీప అభ్యర్థి : చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 74,914
మెజార్టీ : 17,525

78. వనపర్తి
అభ్యర్థి : మేఘారెడ్డి
సమీప అభ్యర్థి : నిరంజన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,10,739
వచ్చిన ఓట్లు : 1,05,459
మెజార్టీ : 24,200

79. గద్వాల్
అభ్యర్థి : కృష్ణమోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సరిత
పోలైన ఓట్లు : 2,13,283
వచ్చిన ఓట్లు : 93,720
మెజార్టీ : 7,631

80. అలంపూర్ (ఎస్సీ)
అభ్యర్థి : విజేయుడు
సమీప అభ్యర్థి : సంపత్ కుమార్
పోలైన ఓట్లు : 1,96,307
వచ్చిన ఓట్లు : 1,06,660
మెజార్టీ : 27,173

81. నాగర్‌కర్నూల్
అభ్యర్థి : రాజేష్ రెడ్డి
సమీప అభ్యర్థి : మర్రి జనార్ధన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,83,098
వచ్చిన ఓట్లు : 86,479
మెజార్టీ : 5431

82. అచ్చంపేట్ (ఎస్సీ)
అభ్యర్థి : వంశీకృష్ణ
సమీప అభ్యర్థి : బాలరాజ్
పోలైన ఓట్లు : 1,93,765
వచ్చిన ఓట్లు : 1,15,337
మెజార్టీ : 49,676

83. కల్వకుర్తి
అభ్యర్థి : కసిరెడ్డి నారాయణరెడ్డి
సమీప అభ్యర్థి : తల్లోజు ఆచారి
పోలైన ఓట్లు : 2,01,285
వచ్చిన ఓట్లు : 75,508
మెజార్టీ : 5,089

84. షాద్‌నగర్
అభ్యర్థి : వీర్లపల్లి శంకర్
సమీప అభ్యర్థి : అంజయ్యయాదవ్
పోలైన ఓట్లు : 1,94,017
వచ్చిన ఓట్లు : 76,947
మెజార్టీ : 6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,90,669
వచ్చిన ఓట్లు : 91,853
మెజార్టీ : 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : బాలునాయక్
సమీప అభ్యర్థి: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు : 213881
వచ్చిన ఓట్లు : 111344
మెజార్టీ : 30021

87. నాగార్జునసాగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జయ్‌వీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి: నోముల భగత్
పోలైన ఓట్లు : 202,210
వచ్చిన ఓట్లు :1,19,831
మెజార్టీ :45849

88. మిర్యాలగూడ(కాంగ్రెస్)

అభ్యర్థి :బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు : 1,91,235
వచ్చిన ఓట్లు : 1.11963
మెజార్టీ : 48684

89. హుజూర్‌గనర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు : 213702
వచ్చిన ఓట్లు : 116707
మెజార్టీ : 44888

90. కోదాడ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు : 206377
వచ్చిన ఓట్లు : 125783
మెజార్టీ : 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)

అభ్యర్థి : జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 230564
వచ్చిన ఓట్లు :75136
మెజార్టీ :4605

92. నల్లగొండ (కాంగ్రెస్)

అభ్యర్థి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :204137
వచ్చిన ఓట్లు : 107405
మెజార్టీ :54332

93. మునుగోడు (కాంగ్రెస్)

అభ్యర్థి :కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి:కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 231197
వచ్చిన ఓట్లు : 118781
మెజార్టీ : 40138

94. భువనగిరి (కాంగ్రెస్)

అభ్యర్థి : కంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు :196077
వచ్చిన ఓట్లు : 102744
మెజార్టీ : 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)

అభ్యర్థి :వేములవీరేశం
సమీప అభ్యర్థి:చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు : 201747
వచ్చిన ఓట్లు :1,32,185
మెజార్టీ : 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : మందుల సామేల్
సమీప అభ్యర్థి: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు : 225237
వచ్చిన ఓట్లు : 129535
మెజార్టీ : 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)

అభ్యర్థి :బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి: గొంగిడిసునీత
పోలైన ఓట్లు : 212102
వచ్చిన ఓట్లు : 122140
మెజార్టీ : 49636

98. జనగాం

అభ్యర్థి : రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 98,975
మెజార్టీ : 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)

అభ్యర్థి : కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి : ఇందిర
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,01,696
మెజార్టీ : 7779

100. పాలకుర్తి

అభ్యర్థి : యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి : దయాకర్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,24,234
మెజార్టీ : 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)

అభ్యర్థి : రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి : రెడ్యానాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,15,587
మెజార్టీ : 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)

అభ్యర్థి : మురళీనాయక్
సమీప అభ్యర్థి : శంకర్‌నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,16,644
మెజార్టీ : 50,172

103. నర్సంపేట్

అభ్యర్థి : మాధవరెడ్డి
సమీప అభ్యర్థి : సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,185
మెజార్టీ : 1,4185

104. పర్కాల

అభ్యర్థి : ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ధర్మారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,573
మెజార్టీ : 7,941

105. వరంగల్ పశ్చిమ

అభ్యర్థి : కొండా సురేఖ
సమీప అభ్యర్థి : ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,725
మెజార్టీ : 15,040

106. వరంగల్ తూర్పు

అభ్యర్థి : రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,648
మెజార్టీ :15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)

అభ్యర్థి : నాగరాజు
సమీప అభ్యర్థి : అరూరి రమేశ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,06,696
మెజార్టీ : 19458

108. భూపాలపల్లి

అభ్యర్థి : సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,23,116
మెజార్టీ : 52,699

109.ములుగు (ఎస్టీ)

అభ్యర్థి : సీతక్క
సమీప అభ్యర్థి : నాగజ్యోతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,02,267
మెజార్టీ : 33,700

110. పినపాక (ఎస్టీ)

అభ్యర్థి : వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి : కాంతారావు
పోలైన ఓట్లు : 158978
వచ్చిన ఓట్లు : 90510
మెజార్టీ : 34506

111. ఇల్లందు (ఎస్టీ)

అభ్యర్థి : కోరం కనకయ్య
సమీప అభ్యర్థి : బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు : 1,74,904
వచ్చిన ఓట్లు : 1,06,734
మెజార్టీ : 55,718

112. ఖమ్మం

అభ్యర్థి : టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి : అజయ్‌కుమార్
పోలైన ఓట్లు : 23,6224
వచ్చిన ఓట్లు : 1,36,061
మెజార్టీ : 49,381

113. పాలేరు

అభ్యర్థి : పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి : ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 2,15,969
వచ్చిన ఓట్లు : 12,7820
మెజార్టీ : 56,650

114. మధిర (ఎస్సీ)


అభ్యర్థి : భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి : లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు : 1,96,419
వచ్చిన ఓట్లు : 1,08,970
మెజార్టీ : 35,452

115. వైరా (ఎస్టీ)

అభ్యర్థి : రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి : మదన్‌లాల్
పోలైన ఓట్లు : 1,69,457
వచ్చిన ఓట్లు : 93,913
మెజార్టీ : 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)

అభ్యర్థి : మట్టా రాగమయి
సమీప అభ్యర్థి : వెంకటవీరయ్య
పోలైన ఓట్లు : 2,12,605
వచ్చిన ఓట్లు : 1,09,449
మెజార్టీ : 18,475


117. కొత్తగూడెం

అభ్యర్థి : సాంబశివరావు
సమీప అభ్యర్థి : జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు : 18,6347
వచ్చిన ఓట్లు : 79,155
మెజార్టీ : 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)

అభ్యర్థి : ఆదినారాయణ
సమీప అభ్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు : 1,35,497
వచ్చిన ఓట్లు : 74,420
మెజార్టీ : 28,457

119. భద్రాచలం (ఎస్టీ)

అభ్యర్థి : తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి : వీరయ్య
పోలైన ఓట్లు : 1,17,447
వచ్చిన ఓట్లు : 52,912
మెజార్టీ : 5,755



బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృథా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదిలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటీలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలాగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళు ,, భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యాభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బందువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.